క్లుప్తంగా

ప్రతి ఇంటికీ అయోధ్య రాముని అక్షింతలు

కర్నూలు(సెంట్రల్): నగరంలోని ప్రతి ఇంటికీ అయోధ్య రాముని అక్షింతలను వితరణ చేస్తామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డిసాయిరెడ్డి, రాష్ట్ర బజరంగ్‌దళ్ కన్వీనర్ టి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల చెక్‌పోస్టులోని శివ సాయి దత్త జ్ఞానమందిరంలో సరస్వతీ దేవాలయం, ఆరోర నగర్‌లోని రాజరాజేశ్వరి దేవాలయం, బుధవారపేటలోని శ్రీలక్ష్మీగణేష్ నగర్ ఆలయాల పరిధిలోని ఇళ్లకు తిరిగి అయోధ్య రాముని అక్షింతలను వారు వితరణ చేశారు. ముందుగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలను వితరణచేశారు. ఆయా కార్యక్రమాల్లో కర్నూలు నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడుతాం



మాట్లాడుతున్న జగన్నాథం

కర్నూలు(సెంట్రల్): పేదల పక్షాన పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.జగన్నాథం అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా సోమవారం బీఆర్ అంబేడ్కర్ కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించి అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 99 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ పేదల కోసం పోరాడి ఎంతో మంది ఇళ్లు లేని పేదలకు స్థలాలు ఇప్పించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రావణి, శ్రీనివాసులు, సులోచనమ్మ, కళావతమ్మ, సత్యం బీమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అనాథలను ఆదరించాలి



మాట్లాడుతున్న డాక్టర్ పి. చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్): సమాజంలో ఉన్న అనాథలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కర్నూలు హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి. చంద్రశేఖర్ చెప్పారు. కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగర శివారులోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న హోమ్ ఆఫ్ హోప్ అనాథాశ్రమంలో అనాథలు, చిన్నారులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన ఏడాదిని పురస్కరించుకుని అనాథల సమక్షంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యూరాలజిస్టు డాక్టర్ హేమంత్‌కుమార్, హార్ట్ ఫౌండేషన్ ట్రెజరర్ వెంకటరాముడు, సభ్యులు లక్ష్మన్న, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు(సెంట్రల్) : రెండు రోజుల్లో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారంతో 21వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, చంద్రశేఖర్, ఉప కార్యదర్శి టి.రామాంజనేయులు, సీఐటీయూ జిల్లా ప్రధాన ఎండీ అంజిబాబు, నాయకులు సుధాకరప్ప, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

13వ రోజు కొనసాగిన ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఉద్యోగులు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకుంది. సోమవారం శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, రంగన్న మాట్లాడుతూ..ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కింద రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

4 నుంచి కొత్తపల్లెలో దేవర

కోడుమూరు రూరల్: మండలంలోని కొత్తపల్లె గ్రామంలో ఈ నెల 4వ తేదీ నుంచి శ్రీరాములమ్మ, శ్రీవాసుదేవమ్మ దేవతల దేవర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు సోమవారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 4వ తేదీ గురువారం పోతుల ఊరేగింపు, విగ్రహాల ఊరేగింపు, చెక్క భజన, 5వ తేదీ శుక్రవారం బాణం కుండల ఊరేగింపు, అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులవ్వాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

గడివేముల: మండల పరిధిలోని రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రారంభించేందుకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి రానున్నట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప సోమవారం తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జరగనున్న ఆరోగ్య సురక్ష క్యాంపునకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లిం మైనార్టీలు, అభిమానులు



పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటి వద్ద కొత్త సంవత్సరం సందడి



కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్‌కు ఆయన స్వగృహంలో పూలమాల వేసి బొకే అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అమ్మ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో కేక్ కట్ చేయిస్తున్న వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు

నూతనోత్సాహం

● నగరంలో అంబరాన్నంటిన కొత్త సంవత్సరం వేడుకలు ● ప్రభుత్వ కార్యాలయాల్లో కోలాహలం ● ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ

కర్నూలు (అగ్రికల్చర్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం వివిధ ప్రభుత్వ శాఖల్లో కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి 2024వ సంవత్సరానికి స్వాగతం పలికారు. కలెక్టరేట్‌లోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, జిల్లా ట్రెజరీ, జిల్లా సహకారశాఖ, ఉద్యానశాఖ, చేనేత, ఫిషరీస్ తదితర వాటిల్లో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి, డ్వామా పీడీ అమరనాథరెడ్డి, డీఆర్‌డీఏ-వైకేపీ పీడీ సలీమ్‌బాషా, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ రామచంద్రయ్య, జిల్లా ట్రెజరీ డీడీ రామచంద్రరావు, ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవీ, ఉద్యానశాఖ ఏడీ రామాంజనేయులు, డీసీఓ ఎస్.రామాంజనేయులు, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణ మూర్తి, మత్స్యశాఖ జేడీ శ్యామల, పట్టుపరిశ్రమ శాఖ ఏడీ విజయకుమార్, చేనేత, జౌళిశాఖ ఏడీ హరికృష్ణ, కర్నూలు విజయ డెయిరీ డీజీఎం విజయకుమార్ తదితరులకు ఆయా శాఖల ఉద్యోగులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి జిల్లా కలెక్టర్ సృజన, జేసీ నారపురెడ్డి మౌర్యలను కలసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి, కర్నూలు ఏడీఏ సాలురెడ్డి, ఏవోలు దస్తగిరిరెడ్డి, విశ్వనాథ్, అక్బరుబాష తదితరులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా సహకార కేంద్రబ్యాంకులో....

జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్ పర్సన్ ఎస్వీ విజయ మనోహరికి సీఈఓ పి.రామాంజనేయులు, జీఎం శివలీల, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, నాగిరెడ్డి, త్రినాథ్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ రాఘవేంద్ర తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో రైతుల అభ్యున్నతికి పునరంకితం అవుదామని చైర్మన్ పిలుపునిచ్చారు. సీఈఓ రామాంజనేయులుకు బ్యాంకు సీనియర్ అధికారులు, మేనేజర్లు, సిబ్బంది కలసి న్యూ ఇయర్ గ్రీటింగ్ తెలిపారు.

డీసీఎంఎస్‌లో ...

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్ పర్సన్ దంపతులు సీహెచ్ శిరోమణి, వైఎస్ఆర్‌సీపీ నేత సీహెచ్ మద్దయ్యలకు బిజినెస్ మేనేజర్ రాజేష్, బ్రాంచీ మేనేజర్లు, సిబ్బంది బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. 2024లో డీసీఎంఎస్ లాభాల పట్టే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి డైరెక్టర్లతో పాటు మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందు, అసిస్టెంటు సెక్రటరీలు రహిమాన్, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు శివన్న, కేశవరెడ్డి తదితరులు చైర్మన్ నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ సంక్షేమంలో..

కర్నూలు(అర్బన్): జిల్లాలోని సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, నాల్గవ తరగతి సిబ్బంది పెద్ద సంఖ్యలో కార్యాలయానికి వచ్చి జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారిణి పి. వెంకటలక్షుమ్మ, ట్రైనీ అధికారి భరత్‌కుమార్‌రెడ్డిని కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమాధికారిణి నాగలక్ష్మమ్మ, హెచ్‌డబ్ల్యూఓలు పీ శ్రీనివాసులు, అజీం, విశ్వనాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రమీల, మహాలక్ష్మి, ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, కోశాధికారి కేసీ నాగన్న, నాయకులు పుల్లన్న, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో..

కర్నూలు(సెంట్రల్): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.బాబురావు అధ్యక్షతన జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, అధికార ప్రతినిధి ఏ.కరుణాకరబాబు, నాయకులు వెంకటన్న, బతుకన్న, పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ..

కర్నూలు (టౌన్) : నగరంలోని బిర్లా కాంపౌండ్‌లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామ య్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. 2024 సంంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. మద్దయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ ఆచారి, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి, నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, గోశాల చైర్మన్ ఆది మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు రాజేశ్వర రెడ్డి, గాజుల శ్వేతారెడ్డి, నగరపాలక కోఆప్షన్ సభ్యులు బోయ శ్రీరాములు, నాయకులు కర్నాకర్‌రెడ్డి, వైఎస్ఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కేదార్ నాథ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలసిన ఏపీఆర్ఎస్ఏ నాయకులు

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) జిల్లా అధ్యక్షుడు వి.గిరికుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆ సంఘం నాయకులు కలెక్టరేట్ బంగ్లాలో కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసి బొకేలు అందజేశారు.

డీవైఎఫ్ఐ డైరీ ఆవిష్కరణ

డీవైఎఫ్ఐ రూపొందించిన నూతన సంవత్సరం-2024కు సంబంధించిన డైరీని సీనియర్ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ వి.లక్ష్మీనారాయణ, డాక్టర్ వినోద్ ఆవిష్కరించారు. బుధవార పేటలోని మైత్రీ హాస్పిటల్‌లో జరిగిన ఈ ఆవిష్కరణలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో..

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. డీఎంహెచ్‌వో బి. రామగిడ్డయ్య తన చాంబర్‌లో కేక్ కట్ చేశా రు. ఆయనకు ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు చెప్పారు. డీఐవో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డీపీఎంవో డాక్టర్ ఉమా, ఏవో అరుణ కుమారి, ఎస్‌వో హేమసుందరం, సూపరింటెండెంట్ పత్తికొండ శ్రీనివాసులు, డీఎస్‌వో సునీల్ ు పాల్గొన్నారు.

● కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుధాకర్ తన ఛాంబర్‌లో కేక్ కట్ చేశారు. ఆయనకు కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలోని హెచ్‌ఓడీలు, ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

ఔషధ నియంత్రణ శాఖ కార్యాలయంలో...

వెంకటరమణ కాలనీలో ఉన్న ఔషధ నియంత్రణ శాఖ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఏడీ రమాదేవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు హరిహరతేజ, పర్వీన్ పాల్గొన్నారు.

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

కల్లూరు : నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు కాటసాని శివనరసింహరెడ్డి స్వగృహంలో అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని అధికారులు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సహకార ఉద్యోగుల డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

● నూతన సంవత్సర వేడుకల్లో అధికారులతో కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): జిల్లా అభివృద్ధికి అధికారులు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను కోరారు. గతేడాది ఎన్నో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసి రైతులు, నిరుద్యోగులు, వృద్ధులు, మహిళలు, డ్రైవర్లకు అండగా నిలిచామని, కొత్త సంవత్సరంలో అంతకు రెట్టింపుగా పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. సోమవారం కలెక్టర్ బంగ్లాలో నూతన సంవత్సరం-2024ను పురస్కరించుకొని కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు జిల్లా అధికారులు, వారి సిబ్బంది, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనర్ భార్గవతేజ, డీఆర్వో కె.మధుసూదనరావు, ఆర్‌డీఓలు హరిప్రసాదు, రామలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ శ్రీనాథ్ అధ్వర్యంలో సిబ్బంది, శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ రమా, వ్యవసాయ శాఖ అధికారి, పీఆర్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఏపీఐఐసీ జెడ్ఎం సోమశేఖరరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖరరెడ్డి, టూరిజం అధికారి విజయ, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, హంద్రీనీవా యూనిట్ కలెక్టర్ మల్లికార్జునుడు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కల్యాణి, నాగమల్లేశ్వరరావు, వరలక్ష్మి, జిల్లా సహకార శాఖ అధికారి రామాంజనేయులు, డీఆర్‌డీఏ పీడీ సలీమ్‌బాషా, డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, తహసీల్దార్లు రమేష్‌బాబు, శివరాముడు, సీపీఓ ప్రభాకర్, డీఎస్ఓ ప్రసాదు, డీఈఓ రంగారెడ్డి, సివిల్‌సప్లై డీఎం షర్మిళ, బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మి, డీపీఓ నాగరాజు నాయుడు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ వేణుగోపాల్, ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ వారి సిబ్బందితో సహ పలు శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకరరెడ్డితోపాటు పలు డివిజన్లు, మండలాల రెవెన్యూ సిబ్బంది, కొందరు ప్రజలు తరలి వచ్చి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, సీపీఓ ప్రభాకర్, డీఆర్వో కె.మధుసూదన్‌రావు, ఆర్‌డీఓ హరి ప్రసాద్‌తోపాటు పలు జిల్లా అధికారులకు ఆయా శాఖల సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయా సందర్భాల్లో కలెక్టర్, జేసీ మాట్లాడుతూ..జిల్లా అభివృద్ధికి యంత్రాంగం సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి అనేక ప్రణాళికలు తయారవుతున్నాయని చెప్పారు.

ప్రత్యేక ఆకర్షణగా కలెక్టర్, జేసీల కుమారులు

నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ కుమారుడు, జేసీ కుమారుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జేసీ నారపురెడ్డి మౌర్య భర్త, కుమారుడితో కలసి కలెక్టర్ డాక్టర్ జి.సృజన, రవితేజ దంపతులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చారు. ఈ సందర్భంగా జేసీ కుమారుడిని కలెక్టర్ ఎత్తుకొని లాలించారు. తరువాత తన కుమారుడితో పాటు జేసీ కుమారుడితో కలెక్టర్ కేక్ కట్ చేయించారు.

వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ...

కర్నూలు (టౌన్): నగరంలోని స్థానిక మద్దూర్‌నగర్‌లో అమ్మ వృద్ధుల ఆశ్రమంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ బాబు, నగర లీగల్ సెల్ కన్వీనర్ సుబ్బయ్య, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో...

జిల్లా కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. న్యాయవాద సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి చక్రపాణి, న్యాయమూర్తులు ప్రతిభదేవి, పాండురంగారెడ్డి, కళ్యాణి, శ్రీనివాసరావు, వందన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నగరపాలక కమిషనర్ క్యాంపు ఆఫీసులో...

నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్‌తేజను ఆయన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులు కలిశారు. అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేడీసీసీబీ చైర్ పర్సన్ ఎస్వీ విజయమనోహరికి హ్యాపీ న్యూ ఇయర్ చెబుతున్న సీఈఓ, తదితరులు



జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో కొత్త సంవత్సర వేడుకల్లో చైర్‌పర్సన్ సీహెచ్ శిరోమణి, మద్దయ్య



డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్యకు బొకే అందజేస్తున్న అధికారులు, ఉద్యోగులు



కలెక్టర్ దంపతులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌డీఓ హరిప్రసాదు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నగర పాలక కమిషనర్ భార్గవ్‌తేజ

జాతీయ స్థాయి పోటీలకు 'సాయి' క్రీడాకారులు



జాతీయ పోటీలకు ఎంపికయిన సాయి సెంటర్ హాస్టల్ క్రీడాకారులు

కర్నూలు (టౌన్) : ఈనెల 5 నుంచి 9 వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో నిర్వహించనున్న అండర్-19 జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ ఇండియా హాస్టల్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికయిన క్రీడాకారులు అభి, భువనేష్, జనార్దన్, సాగర్‌లను సెంటర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, హ్యాండ్ బాల్ శిక్షకులు ప్రభాకర్ అభినందించారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ



మహానందిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పండితులు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. పల్లకీలో కొలువైన స్వామి, అమ్మవార్లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, హారతిపూజలు, అలంకార, ఉత్సవ పూజలు నిర్వహించారు. బలిహరణ పూజలు చేసిన అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల భక్తులు ఉత్సవంలో పాల్గొని స్వామివారి పల్లకీని మోస్తూ భక్తిని చాటుకున్నారు.

ఓంకారేశ్వరుడికిప్రత్యేక పూజలు

బండిఆత్మకూరు మండలంలోని ఓంకారం ఆలయంలో వెలిసిన శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వర స్వామి వార్లకు సోమవారం ఉదయం విశేషంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాభిషే కం కార్యక్రమాలు నిర్వహించారు.

'ముద్ద మందారాలు' పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ గావిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు : మండలంలోని కంబదహాల్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న రచించిన 46వ కొత్త పుస్తకం 'ముద్ద మందారాలు' బాలగేయాల సంపుటి సోమవారం ఆవిష్కరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని సోమాజిగూడ హైదరాబాద్‌లో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ఏఎల్ కృష్ణారెడ్డి, ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, కళారత్న డాక్టర్ విడి రాజగోపాల్ చేతుల మీదుగా పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్వాల సోమన్న మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని కళాపోషకులు, విశ్రాంత ఫారెస్టు ఆఫీసర్ ఏఎల్ కృష్ణారెడ్డి గారికి అంకితమిచ్చినట్లు చెప్పారు. వోలేటి పార్వతీశం, యాంకర్ స్వప్న, డాక్టర్ మహమ్మద్ రఫీ, బిక్కి కృష్ణ, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి పాల్గొన్నారు.

బైకిస్టుకు గాయాలు

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండల పరిధిలోని హైవే-44పై మదార్‌పురం వద్ద రోడ్డు దాటుతున్న బైకిస్టును కారు ఢీకొట్టింది. మల్కాపురం ఆర్ఎంపీ కున్నూరు మాధవకృష్ణ బైక్‌పై వెళ్తూ రోడ్డు దాటే ప్రయత్నం చేయగా కర్నూలు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. బైక్‌పై నుంచి కారుపై పడ్డ ఆర్ఎంపీ తీవ్ర గాయాలపాలయ్యాడు. హైవే పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని తమ వాహనంలో వెల్దుర్తి సీహెచ్‌సీకి తరలించారు.

యువకుడిపై దాడి

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని శ్రీనివాస సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి మహబూబ్ అనే యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎన్టీఆర్ కాలనీకి చెందిన మహబూబ్ ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా శ్రీనివాస సర్కిల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన మహబూబ్‌ను అటుగా వెళ్లిన వారు గమనించి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. తల, శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పట్టణ పోలీసులు సోమవారం సాయంత్రం తెలిపారు.

బైక్ అదుపుతప్పి..

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని శిల్పా ఎస్టేట్ సమీపంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కిషోర్‌కు గాయాలయ్యాయి. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా కిషోర్ విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ఇంటి సమీపంలో బైకు అదుపుతప్పి సిమెంట్ రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ కిషోర్‌ను చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూల్‌కు తరలించారు. కర్నూలులోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు సోమవారం బంధువులు తెలిపారు.

మల్లన్న సేవలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు



మల్లన్న దర్శనార్థం వస్తున్న ఎస్సీ నేషనల్ కమిషన్ మెంబర్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సోమవారం రాత్రి షెడ్యూల్డ్ క్యాస్ట్ నేషనల్ కమిషన్ మెంబర్ సుభాష్ రామ్‌నాథ్ పార్థి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ప్రధానాలయ రాజగోపురం వద్ద చేరుకున్న ఆయనకు దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చక వేద పండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

ఈరన్నస్వామికి అభిషేక పూజలు



కౌతాళం: ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్నస్వామి దర్శనానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు స్వామి వారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున సుప్రభాత సేవ, మహామంగళహారతి, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజల అనంతరం ఫలపుష్పాలతో అలంకరించారు. కొందరు భక్తులు తమ మొక్కును తీర్చుకునేందుకు దేవాలయ ఆవరణలో పిండి వంటలు వండి స్వామికి నైవేద్యంగా సమర్పించారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి సోమవారం భక్తులు విరాళం అందజేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ తెలిపారు. బళ్లారికి చెందిన శకుంతలబాచి, ఈరోజీరావు అండ్ సన్స్ రూ.1,00,116, పుష్పలత, అశోక్ కుమార్ అండ్ సన్స్ రూ.1,00,116 ఆలయ కార్యాలయంలో అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాలు, బాండు, ఫొటో అందజేశారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి సోమవారం భక్తులు విరాళం అందజేశారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ తెలిపారు. బళ్లారికి చెందిన శకుంతలబాచి, ఈరోజీరావు అండ్ సన్స్ రూ.1,00,116, పుష్పలత, అశోక్‌కుమార్ అండ్ సన్స్ రూ.1,00,116 ఆలయ కార్యాలయంలో అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాలు, బాండు, ఫొటో అందజేశారు.